జర్నలిస్ట్
# నిఘా
కలం.. మా బలం..

## కాంతి తిలకకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు



కాకినాడ రూరల్(నిఘా విలేకరి): పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు ఎం.కాంతి తిలక సిద్ధాంత వ్యాసం 'ఏ స్టడీ ఆన్ లెర్నర్స్ లింగ్విస్టిక్ కాంపిటెన్స్ విత్ రిఫరెన్స్ టు జెఎన్‌టియుకె ఫస్ట్ ఇయర్ బీటెక్ ఇంగ్లీష్ సిలబస్ ఇన్ సెలెక్టడ్ ఇంజనీరింగ్ కాలేజెస్ ఇన్ ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఇంగ్లీష్ విభాగంలో లభించినది. ఎం.కాంతి తిలక తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీలోని ఇంగ్లీష్ విభాగం ప్రొఫెసర్ డా.పి.రాజేంద్ర కర్మాకర్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం ఎం.కాంతి తిలక రాజమహేంద్రవరంలోని గైట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఇంగ్లీష్ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## శివవరప్రసాద్‌కు జెఎన్‌టియుకె చే పిహెచ్‌డి



కాకినాడ రూరల్ (నిఘా విలేకరి): పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు జె.శివవర ప్రసాద్ సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ ఆఫ్ సాఫ్ట్ స్విచ్చింగ్ స్కీమ్స్ ఫర్ టు-లెవెల్ అండ్ మల్టీ-లెవెల్ ఐసోలేటెడ్ డిసి-డిసి కన్వర్టర్ టోపోలజీస్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొంది నది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. జె.శివవరప్రసాద్ తన సిద్ధాంత వ్యాసాన్ని తమిళనాడు రాష్ట్రం వెల్లూరులోని విట్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా.వైపి.ఓబులేసు మరియు కాకినాడలోని జెఎన్‌టియుకె ఆర్&డి డైరెక్టర్, ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.సిహెచ్.సాయిబాబు ల ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం జె.శివవరప్రసాద్ కృష్ణా జిల్లా మైలవరంలోని లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈఈఈ విభాగం నందు అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## జెఎన్‌టియుకె టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



కాకినాడ రూరల్ (నిఘా విలేకరి): జెఎన్‌టియుకె యూనివర్శిటీ టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటుకై జెఎన్‌టియుకెలో మంగళవారం ఎన్నికలు నిర్వహించారు. లైబ్రరీ సైన్సెస్ & ఇడిసి డైరెక్టర్ ప్రొ.వి.రవీంద్రనాథ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా అసోసియేషన్ అధ్యక్షునిగా డా.ఏ.కృష్ణమోహన్, ఉపాధ్యక్షునిగా డా.ఆర్.శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీగా డా.జివిఎస్ఆర్.దీక్షితులు, జాయింట్ సెక్రటరీగా డా.కె.రవీంద్ర, ట్రెజరర్‌గా డా.బి.టి.కృష్ణ, అసోసియేషన్ మహిళా ప్రతినిధిగా శ్రీమతి ఏ.రజనిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని జెఎన్‌టియుకె అధికారులు అభినందిస్తూ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.